ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 16.06.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. 16వ జన గణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఈరోజు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.
2. రోజ్ గార్ మేళాలతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నామని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి తెలిపారు.
3. ఫార్ములా ఈ - కార్ రేస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి తారక రామారావు ఈ ఉదయం మరో సారి ఏసీబీ విచారణకు హాజరయ్యారు.
4. రైతు వేదికల ద్వారా శాస్త్రీయ సాగు విప్లవానికి ప్రభుత్వం నాంది పలుకుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

CENSUS

16 వ జన గణనకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ను కేంద్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. 2027 మార్చి 1 వ తేదీ రిఫరెన్స్ తేదిగా ఈ జనగణన చేపడతారని హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. లడాఖ్ కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ లో మంచు కురిసే ప్రాంతాల్లో మినహా దేశంలో ఇతర అన్ని ప్రాంతాల్లోనూ 2027 మార్చి 1వ తేదీ నుంచి జన గణన ప్రారంభమైనట్లు రెఫరెన్స్ తేదీ నిర్ధారించారు. మనదేశంలో ఇది 16వ జనాభా లెక్కల ప్రక్రియ కాగా భారత్ స్వాతంత్రం అనంతరం ఎనిమిదవ సారి జనాభా లెక్కలు చేపడుతున్నారు. దేశంలో త్వరలో జరగనున్న జనాభా లెక్కల ఏర్పాట్లను కేంద్ర హోం మత్రి అమిత్ షా నిన్న కేంద్ర ఉన్నతాధికారులతో కలిసి న్యూఢిల్లీలో సమీక్షించారు. తొలిసారిగా జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేపట్టన్నారు. 34 లక్షల మంది ఇన్యుమరేటర్లు 1,30,000 మంది సెన్సెస్ సిబ్బంది అత్యాధునిక మొబైల్ డిజిటల్ పరికరాలతో ఈ లెక్కలు నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు.

(NSD)

Skill - రోజ్గార్ మేళా:

కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎప్రెంటీస్ షిప్ సహాయ మంత్రి జయంత్ చౌదరీ ఈ ఉదయం హైదరాబాద్ లో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ షిప్, రోజ్ గార్ మేళాను ప్రారంభించారు. నిజాం లా కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాటయిన ఈ మేళాకు పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యారు. వివిధ రంగాలకు చెందిన 80 కి పైగా సంస్థలు, ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి యువతకు వివరించాయి. నేర్చుకుంటూనే, ఆదాయాన్ని ఆర్జించే అవకాశం కల్పిస్తూ, 25 పైగా సంస్థలు అప్రెంటీస్ షిప్ అవకాశాలను ఇక్కడ అందించాయి. జాబ్ మేళాలో ఋణ సదుపాయాలపై వివిధ సంస్థలు అవగాహన కల్పించాయి. ఈ సందర్భంగా మంత్రి జయంత్ చౌదరీ మాట్లాడుతూ....

(Soundbyte జయంత చౌదరీ)

అంతకు ముందు రాష్ట్ర IT శాఖా మంత్రి D శ్రీధర బాబు మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచటంలో రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుందని చెప్పారు.

(Soundbyte శ్రీధర బాబు)

పార్లమెంటు సభ్యులు R కృష్ణయ్య పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

MSL

KTR TWEET

ఫార్ములా ఈ - కార్ రేస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఈ ఉదయం మరో సారి ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఆయనను ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితురాజ్, డీఎస్పీ మాజీద్‌ఖాన్ విచారించారు. ఏసీబీ విచారణకు హాజరు కావడానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో ఎన్నిసార్లయినా విచారణకు హాజరవుతానన్నారు. కేసులు పెట్టి ఇబ్బందిపెట్టినంత మాత్రాన రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నించడం మానుకోబోమని, తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని అన్నారు. తారక రామారావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ స్పందిస్తూ - తప్పు చేయనప్పుడు జైలుకు వెళ్తాననే భయమెందుకని అన్నారు.

(SHANKAR)

CABINET

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం అందుబాటులో వున్న మంత్రులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రాజీవ్ యువ వికాసం, రైతు భరోసా పథకం అమలు తదితర అంశాలు చర్చించనున్నారు. ఇప్పటివరకు మంజూరైన

ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయడం..కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను పరిశీలించి, ప్రాధాన్యతపరంగా అనుమతి ఇవ్వాలనే దానిపైనా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది.

(SHANKAR)

SIRCILLA - VINEETHA

రైతులు వరికోయ్యలను కాల్చకుండా, కలియ దున్నాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారిణి వినీత కోరారు. వరి కోయ్యలను కాల్చడం ద్వారా భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు, మిత్ర పురుగులు, మరణిస్తాయన్నారు.

బైట్....వినీత

(PTC)

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

MINISTER SRIHARI

పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి ఈ ఉదయం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, పర్యాటక, శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి

పొన్నం ప్రభాకర్  కార్యక్రమంలో పాల్గొని మంత్రి శ్రీహరికి  శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ గా సీ.హెచ్. ప్రియాంక ఈ రోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు.

(SHANKAR)

SIDDIPET – PONNAM PRABHAKAR

రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ఏర్పాటుతో శాస్త్రీయ రైతు విప్లవానికి ప్రభుత్వం నాంది పలుకుతుందని మంత్రి ఈ ఉదయం సిద్ధిపేటలో తెలిపారు. లాభసాటి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే రైతు రుణ మాఫీ అమలు చేశామని, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, నాణ్యమైన విత్తనాల సరఫరాలు  కొనసాగుతున్నాయన్నారు.

(PTC)

KHAMMAM – P0NGULETI

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరగబోతున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఖమ్మం జిల్లా  నేలకొండపల్లి మండలంలోని గువ్వలగూడెం, కోరట్లగూడెం, ముటాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతు భరోసా నిధులు త్వరలోనే విడుదలవుతాయని,  సన్న బియ్యం అమ్మిన రైతులకు బోనస్ చెల్లిస్తామని చెప్పారు.  ప్రతీ ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

బైట్... శ్రీనివాస్ రెడ్డి

PTC KHAMMAM

కిషన్ రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ రోజు ఉదయం గాంధీ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. కోవిడ్ సమయంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ పని తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ భారత్ కింద రోగులకు అందుతున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సౌకర్యాలు కల్పించడం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. రోగులకు చికిత్సలు అందించడంలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటిండెంట్ కు సూచించారు.

ఎమ్.ఎస్.ఎల్

RAINS

తెలంగాణలో మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. సిద్దిపేట, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఈ మేరకు ఎల్లో అలర్టు జారీ చేసింది. మరి కొన్ని చోట్ల ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు కరుస్తాయని తెలియచేసింది. కాగా, గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో అత్యధికంగా 4.88 మి.మీ వర్షం పడినట్టు వెల్లడించింది.

(PN)

MAHABUBABAD – YASHASWAINI REDDY

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని, నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సమగ్ర ప్రణాళికతో ఉన్నామని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్య దృష్టి సారించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

(PTC)

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.